


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 5 మే 2025


పేజీలు 8


గ్రాండ్ రిపోర్ట్ -1










# ఈగో పాలిటిక్స్‌తో కూటమి కుదేలు

వైసిపి కంచుకోటను బద్దలు కొట్టాం. ఇక భవిష్యత్తులో కూడా వైసీపీకి ఇక్కడ విజయం లేకుండా చేస్తాం. మా జోరు అంతా ఇంత కాదు అంటూ 2024 ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి నాయకులు ఎక్కడలేని గాంభీర్యాన్ని ప్రదర్శించారు. అయితే ఆ నియోజకవర్గంలో ఏడాది గడవక ముందే ఈగో పాలిటిక్స్ ఎక్కువ కూటమి రోజురోజుకీ కుదేలవుతూ తిరోగమనం పడుతుందని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇది వచ్చిన విజయాన్ని ఒక్కఏడాది కూడా కాపాడుకోలేక ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా, స్థానిక సంస్థ ఎన్నికలు జరిగినా బొక్క బోర్ల పడే అవకాశం కూటమికి ఉందని స్పష్టంగా అర్థం అవుతుంది. మరి ఏడాది తిరగకుండానే గాంభీర్యం

- ఏడాది కాకముందే తిరోగమనం,,,
- రైల్వే కోడూరులో పుంజుకుంటున్న వైసిపి,,,
- నాయకులకు దూరంగా టిడిపి క్యాడర్,,,
- బయట కౌగలింతలు, లోపల అసంతృప్తి
- అధిష్టానంకు పిర్యాదుల వెల్లువ,,,
- చక్కదిద్దుతారా,,చతికిల పడతారా,,,

కాస్త మేకపోతు గాంభీర్యం అయినా నియోజకవర్గంలో ఏది అనుకుంటున్నారా అదేనండి ఉమ్మడి కడప జిల్లాలో గ్లాసు గుర్తుపై గెలిచిన ఏకైక నియోజకవర్గం రైల్వే కోడూరు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉద్యానవన పంటలతోపాటు విచిత్ర రాజకీయాలకు రైల్వే కోడూరు ఎస్సీ నియోజకవర్గ అడ్డాగా మారిపోయింది. 2024 వరకు అటు కాంగ్రెస్‌కు ఇటు వైఎస్ఆర్సిపికి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో జనసేన అభ్యర్థి విజయం సాధించడంతో వైసిపి జైత్రయాత్రకు బ్రేక్ పడింది. అయితే రైల్వేకోడూరు నియోజకవర్గంలో బలంగాఉన్న టిడిపి నాయకుల మధ్య ఉన్న మనస్పర్ధలతో వైసీపీ నుంచి వచ్చిన నాయకునికి టిడిపి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అటు తర్వాత జనసేన పార్టీకి సంబంధించి ఒక అభ్యర్థికి పోటీ చేసే అవకాశం కల్పించినా, చివరలో చక్రం తిప్పిన టిడిపి ఇంచార్జ్ తన అనుచరునికి ఎమ్మెల్యే టికెట్ తెప్పించుకోవడం, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అయినా వైసీపీకి సమానంగా ఓటు బ్యాంకు ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయడంతో 11 వేల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తే జనసేనకు వచ్చిన ఓట్లు కూడా 10 వేలుకు అటు ఇటు. అంటే వైసీపీకి సమానంగా టిడిపి ఓట్లు నమోదు అయ్యాయి. కేవలం జనసేన ఓట్లు మెజార్టీకి సహకరించాయి అనే విధంగా 2024 ఎన్నికలు చోటుచేసుకున్నాయి. మొత్తానికి అందరూ కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి

మిగతా 2లో

# రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి,మేజర్ న్యూస్:** జిల్లాలో పలు రెవెన్యూ



సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పిస్తుంటారని రెవెన్యూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలు రెవిన్యూ సమస్యలపై ఆర్డీవో తో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ప్రజలు రెవెన్యూ సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఎటువంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డిఓ శ్రీనివాస్ కు సూచించారు. రాబోయే రోజులలో ఏ ఒక్కరు కూడా రెవిన్యూ సమస్యలతో బాధపడకూడదని మంత్రివర్యులు ఆర్డీవోకు తెలిపారు.



## మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా

# ప్రభుత్వాసుపత్రికి 30 చేర్స్ వితరణ

**-ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
5 మే 2025

## చిట్వేలలో ఘనంగా ముక్కా జన్మదిన వేడుకలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేల్ మండలంలోని నక్కలపల్లి గ్రామంలోని పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో గ్రామ నాయుకులు చీరలు పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్, ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరైనారు. సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ "ఇవి వ్యక్తిగత వేడుకలు అయినా, మీరు చూపే ప్రేమ, ఆదరణ మాత్రం వ్యక్తిగతం కాదు అది మా జీవితంలోని గొప్ప బలం. ఈ సంబంధాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటూ, మరింత నిబద్ధతతో ప్రజల కోసం పని చేస్తాము. రైల్వే కోడూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాము," అని అన్నారు. ఈ కార్యక్రమం లొలి గ్రామ ప్రజలు, కుటమి నాయుకులు పాల్కొన్నారు .

## మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి 30 చేర్స్ వితరణ



**రాయచోటి,మేజర్ న్యూస్:** స్వర్గీయ మండిపల్లి నాగిరెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి 30 చైర్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వైద్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా రూపానంద రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించిన అభిమానులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు లోని రాజ్ కళ్యాణ మండపంలో ముక్కా రూపానంద రెడ్డి జన్మదినం మరియు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలు, నాయుకులు కలిసి ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి తన సతీమణి ముక్కా వరలక్ష్మితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అభిమానులు ముక్కారూపానంద రెడ్డిని సతీమణి ముక్కా వరలక్ష్మిని మరియు వారి తనయులు ముక్కా విశాల్ రెడ్డిని, ముక్కా సాయి వికాస్ రెడ్డి ని గజమాలతో సత్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హాజరై, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కుటుంబానికి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం కోడూరు మండలం రాఘవరాజుపురం గ్రామంలో ప్రజలు మరొకసారి సైకిల్‌కు భారీ మద్దతు తెలిపారు . టీడీపీ విధి విధానాలు నచ్చడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి,ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. టీడీపీ పార్టీ చేరిన .. కాంతి రెడ్డి శివరెడ్డి,లింగాల శ్రీనివాసులురెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చిన్న రామి రెడ్డి, మోహన్ రెడ్డి, తాళ్ల పాక చంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాంత్ కుమార్ రెడ్డి, తాళ్లపాక ప్రసాద్ రెడ్డి, బండి సుబ్రహ్మణ్యం రెడ్డి, తాళ్ల పాక సుబ్రహ్మణ్యం రెడ్డి, తేజ రెడ్డి, దిలీప్ రెడ్డి, చిన్న కృష్ణ రెడ్డి, సిద్ద రెడ్డి, రఘునద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శంకర్ రెడ్డి, బండి చంద్ర రెడ్డి, న గంగిరెడ్డి తదితరులు పార్టీ లొ చేరడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా వైభవంగా సాగింది. సందడి, ఆనందంతో కూడిన ఈ వేడుక రైల్వే కోడూరులో మరో చారిత్రాత్మక సందర్భంగా నిలిచింది.





# ఈగో పాలిటిక్స్‌తో కూటమి కుదేలు,,

(మొదటి పేజీ తరువాయి)అయిన జనసేన అభ్యర్థిని గెలిపించుకున్నారు. నేడు గెలిచి ఏడాది కాకముందే కూటమి నాయకుల మధ్య ఈగో పాలిటిక్స్ వలన రైల్వే కోడూరులో కూటమి తిరోగమనం పట్టిందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి సునాయాస విజయం సాధిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. మరి అధికారంవచ్చి ఏడాది కాకముందే అంత వ్యతిరేకత ఎందుకు వచ్చింది అంటే మాత్రం కార్యకర్తలు నాయకులవైపే వేలెత్తి చూపిస్తున్నారు. ఎవరి గోల వాళ్ళది అన్నట్లు ఎవరి వర్గం వాళ్లు ఇతర వర్గాలపై ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ముందుకు వెళ్తుండడంతో రైల్వే కోడూరు నియోజవర్గంలో కూటమి పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇందుకు ఉదాహరణ ఇటీవల రైల్వే కోడూరు టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో చోటుచేసుకున్న సంఘటన. మరి చక్కదిద్దాల్సిన అధిష్టానం చోద్యం చూస్తుండడంతో రైల్వే కోడూరులో వేగంగా రాజకీయాలు మారుతూ ఉంటే, వైసీపీ మాత్రం ఇంత వేడిలోనూ కూటమి కుమ్ములాటను చూస్తూ ఎంజాయ్ చేస్తూ తమ రాజకీయ చాణక్యతకు పదును పెడుతున్నారు.

**అసలు కంటే కొసరికే ప్రాధాన్యం ఎక్కువ,,**

ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న అసలు కార్యకర్తల కంటే ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత పార్టీలోకి వచ్చిన కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో కార్యకర్తల అసహనానికి, నాయకుల మధ్య విభేదాలకు కారణమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ కొంతమందికి మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తున్నారనీ, అది కూడా వైసీపీ నుంచి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, టిడిపి నాయకులను కార్యకర్తలను వర్గాలుగా విభజించి వారికి ఎటువంటి పనులు జరగకుండా మండల స్థాయిలో అధికారులను కూడా హెచ్చరిస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. మరి ఇందులో ఎంత నిజం ఉందో లేదో తెలియదు కానీ ప్రస్తుతం రైల్వే కోడూరులో టిడిపి ఇన్చార్జ్‌తోపాటు ఎమ్మెల్యే తమ పని చేసుకుపోతుంటే, తెలుగుదేశం కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని, కావాలనే తొక్కేస్తున్నారని సీనియర్ టిడిపి నాయకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మరి ఎవరి ఎత్తుగడలు ఎలా ఉన్నాయో భవిష్యత్తులో ఎవరు ఏ ఆలోచనతో రాజకీయం చేస్తున్నారో తెలియదు కానీ రైల్వే కోడూరు కూటమి నాయకుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణమైతే మాత్రం లేదని స్పష్టంగా అర్థం అవుతుంది.

**పుంజుకుంటున్న వైసిపి, ఈసారి కష్టమే,,,**

రైల్వేకోడూరు అంటే వైసీపీకి కంచుకోట. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలలోనూ బలమైన నాయకులు కార్యకర్తలు వైసిపి సొంతం. అయితే గత ఎన్నికలలో కూటమి గాలో లేక వరుసగా నాలుగు సార్లు గెలిచిన అభ్యర్థిపై అసంతృప్తో లేక వైసీపీ పాలనపై విసికెత్తిపోయారో తెలియదు కానీ ఊహించని విధంగా జనసేన అభ్యర్థి గ్లాసు గుర్తుపై ఓటువేసి ఓటర్లు గెలిపించారు. మండలాల వారీగా చూసుకుంటే గ్రౌండ్ రిపోర్ట్ ఇలా ఉంది.

**పుల్లంపేట మండలం**

మండలంలో ముద్దా బాబుల్ రెడ్డి,కొల్లం గంగిరెడ్డి లాంటి నాయకులను ఢీ కొట్టి ముందుకు వెళ్లి మండలాన్ని శాసించగల నాయకులు టిడిపిలో లేరనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం వైసీపీ చేసిన చిన్న తప్పిదాల వలన పుల్లంపేటలో కూటమి ప్రభావం చూపిన రానున్న ఎన్నికల్లో మాత్రం బొక్క బోర్లా పడే అవకాశం ఉంది.

**పెనగలూరు మండలం**

వైసీపీకి మొదటి నుండి కంచుకోటగా ఉన్న మండలం పెనగలూరు. ఈ మండలంలో కొండూరు కుటుంబాన్ని ఎదుర్కొనే శక్తిగల నాయకులు కూటమిలో లేరని అందరికీ తెలిసిన విషయమే. ఇక్కడ ప్రజలు వారి కుటుంబానికి వైసీపీకి వీర విధేయులుగా పనిచేస్తున్నారు. గడచిన ఎన్నికల్లో ప్రభావం చూపిన కూటమిలో లుకలుకల వలన అధికారంలో ఉన్న వైసిపికి దీటుగా బలపడే అవకాశం ఇక్కడ కూటమికి లేదని స్పష్టంగా అర్థమవుతుంది. స్థానిక ఎన్నికల్లో కూడా వైసీపీ గాలే ఇక్కడ వీచే అవకాశం మెండుగా ఉంది.

**ఓబులవారిపల్లి మండలం**

టిడిపి ఇన్చార్జిగా ఉన్న నాయకుని సొంత మండలమైన ఓబులవారిపల్లి మండలంలో వైసీపీ కూడా బలంగా ఉంది. ఎంత బలంగా అంటే నాయకులు పార్టీలు మారిన కార్యకర్తలు మాత్రం తాము వైసీపీ నీ వదిలేది లేదని చెప్పే అంతగా. ఓబులవారిపల్లి మండలంలో కూడా టిడిపి ఇంచార్జ్ హవాలకు ధీటుగా జవాబు ఇచ్చే వైసిపి నాయకులు ఉండడంతో ఇక్కడ కూటమికి షాక్ తెచ్చే ఫలితాలు అతి త్వరలోనే రాబోతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు.

**చిట్వేలి మండలం**

ఎప్పుడు టిడిపికి కొంత అనుకూలంగా ఉండే ఈ మండలంలో ఇటీవల ఫలితాలు కూడా అనుకూలంగానే వచ్చాయి. అయితే ప్రస్తుత ఇంచార్జ్ కు ఇక్కడ ఇన్ని రోజులు చక్రం తిప్పిన కొంతమంది నాయకులకు మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ప్రస్తుతం ఎవరి దారి వారు చూసుకుంటూ ఎత్తుకు పైఎత్తుల ఏస్తుండడంతో వైసిపి కష్టపడకుండానే టీడీపీ పై ఈ మండలంలో పై చేయి సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ మండలం గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే బాహుబలి సినిమాలో ఏం జరిగిందో అదే జరగబోతుంది.

**రైల్వే కోడూరు మండలం**

నియోజకవర్గంలో అతి ఎక్కువ వాటర్ లో ఉన్న మండలంగా ఉన్న రైల్వేకోడూరులో బలమైన సామాజిక వర్గాల కూటమి నాయకుల అసంతృప్తిగా ఉండడం, వారిని పట్టించుకోవడం లేదు, వారి కార్యకర్తలను కూడా పట్టించుకోవడంలేదని లోలోపల రగిలిపోతుండడం తో ఒకరి సారథ్యంలో ముందుకు వెళితే మరొకరు సహకరించే పరిస్థితి లేదు. నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రస్తుతం ఉన్న నాయకుడు గతంలో వైసీపీలో ఉండడంతో ప్రస్తుతం వైసీపీ నుండి టిడిపికి వలసలు కొనసాగుతున్నాయి. మరి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వలసలు వెళ్లడం సహజమే కానీ చివరకు ఎన్నికల సమయంలో మాత్రం ఎవరు గూటికి వాళ్ళు వెళ్లడం మాత్రం ఖాయం. దీనిని బట్టి కేవలం షెల్టర్ కోసం వైసీపీ నుంచి టీడీపీలోకి నాయకులు వచ్చి తమకు ఇబ్బందులు లేకుండా పని చేసుకుని వెళ్ళుతారు కానీ టిడిపికి గాని కూటమికే గాని వలసల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని పలువురు తెలియజేస్తున్నారు. అంటే ఈ లెక్కన రైల్వే కోడూరులో కూడా వైసిపి నే డబల్ క్రాస్ రాజకీయాలు నడుపుతుందని స్పష్టంగా అర్థమవుతుంది. ఇలా ఏ మండలం చూసినా ప్రసార మాధ్యమాలలో, సోషల్ మీడియాలో కూటమి బలంగా కనిపిస్తున్న, లోపల మాత్రం అవయవాలను కొరుక్కు తింటున్న వైరస్ మాదిరిగా అసంతృప్తి రోజురోజుకి పెరిగిపోతుంది. మరి చూడాలి రాజకీయాలలో వరించిన అదృష్టాన్ని ఎవరు ఎన్ని రోజులు కాపాడుకుంటారు. మొత్తానికి రైల్వే కోడూరులో మాత్రం ఏడాది తిరగకముందే కూటమిలో కుమ్ములాటతో గెలుపు మాత్రం తిరోగమనం పడుతుంది. సైకిల్,గ్లాసు, కమలం నాయకుల మధ్య అనైక్యతను ఫ్యాన్ కింద కూర్చొని హాయిగా వైసిపి నాయకులు వీక్షిస్తున్నారు.

## గ్రంథాలయంలో ఇంగ్లీష్ గ్రామర్ బోధన



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు మురళి తెలుగు సబ్జెక్టులో సందులలో సువర్ణదీర్ఘసంధి, గుణ సంధి అనే సందుల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేశారు. అలాగే ఇంకొక మాస్టర్ నగేష్ ఇంగ్లీషులో గ్రామర్ క్షుణ్ణంగా బోధించారు. రాబోవు రోజుల్లో ప్రతిఒక సబ్జెక్టు గురించి చక్కగా వివరించేం దుకు ఉత్తమ అధ్యాపకులచే బోధన జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు మేథో సంపత్తిని పెంపొందించడానికి ద్రోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకూ ప్రతి ఒక్కరికి స్నాక్స్ మంచినీరు అందించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయాన్ని కొత్త చైర్మన్ గాడిలో పెట్టేనా?

**-అక్కడికి వెళితే ఖాళీ కుర్చీలతో దర్శనాలు**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని కే బుడుగుంటపల్లి పంచాయతీలో ఉన్న మార్కెట్ కమిటీ పరిపాలన విభాగాన్ని గాడిలో పెట్టేనా అని పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ కార్యాలయం నందు పనిచేస్తున్న సిబ్బంది పూర్తిస్థాయిలో విధులలో పాల్గొనకుండా స్వంత పనులకే పరిమితమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యాలయం జనజీవన స్రవంతికి కొంత దూరంలో ఉండడంతో ఈ కార్యాలయాన్ని ఎవరు పట్టించుకోకుండా పోతున్నారని కొన్ని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉండే ఒకే ఒక మహిళ ఉద్యోగి ఎప్పుడు చూసినా విధులలో తల మనకలై ఉండడం విశేషం. అయితే అందుకు సంబంధించిన ఒక ఉన్నతాధికారి కార్యాలయం పట్టీ పట్టనట్లు వ్యవహరించడం మరొక కొత్తగా చేరిన సెక్యూరిటీ నిత్యం తాసిల్దార్ కార్యాలయంలో ఉంటూ అక్కడ పలు రకాల చిల్లర వచ్చే పనులలో తల మొనకలై ఉంటున్నారని వీరిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది ని గాడిలో పెట్టేనా అని అనుమానాలు కొన్ని ఉన్నాయి.

## అమరావతి క్వాంటం సిటీగా ఎదగబోతోంది- నాగోతు రమేష్ నాయుడు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాబోయే రోజుల్లో అమరావతి క్వాంటం సిటీ గా ఎదగబోతోందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. రాజంపేట లోని అన్నమయ్య అతిథి గృహంలో విలేకర్ల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా చేస్తామన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న వేగవంత నిర్ణయాల వల్ల పరిశ్రమలు కూడా అన్నీ వస్తాయని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ కుల గణన తీసుకొచ్చారని, దీనివల్ల అందరికీ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి కి రావడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితిలో మనం ఉన్నామని ఈరోజు దాని నుండి బయటపడి అద్భుతమైన నిర్మాణం జరగబోతుంది అన్నారు. అమరావతి కి బ్రాండ్ ఇమేజ్ ని నరేంద్ర మోడీ రాక తీసుకొని వచ్చింది అని అన్నారు. అమరావతికి నిర్మాణం గురించి దేశంలో పెద్ద చర్చ నడుస్తోందని ఏదైతే ఉందో పెద్ద ఎత్తున చర్చ మీడియాలో కావచ్చు అనేక మాధ్యమాల్లో కావచ్చు అమరావతి అనేది ఆంధ్ర ప్రదేశ్ రాజధాని మాత్రమే కాదు క్వాంటం సిటీగా ఎదగబోతుంది ఏదైతే మనం సిలికాన్ వ్యాలీగా చెప్తాము హైదరాబాద్ హైటెక్ సిటీ సైబరాబాద్ నామకరణం గురించి పదేపదే గొప్పగా చెప్పుకుంటాము ఇలాగా రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం హయాంలో సమగ్రవంతంగా అభివృద్ధి కోసం ఇప్పుడే అడుగుల పడ్డాయి అన్నారు. అదేవిధంగా రాయలసీమ ప్రాంతాన్ని ఆర్టికల్చర్ హబ్ గా తయారు చేస్తామని,



అదే విధంగా కొప్పర్తి కావచ్చు, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పరంగా వేగవంతంగా తీసుకున్న నిర్ణయాలు తీసుకోవడం జరిగింది, అలాగే మన ఇండస్ట్రియల్ మినిస్టర్ అయినటువంటి రాయలసీమ ప్రాంతవాసి టీజీ భరత్ పెట్టుబడులు దారులు విషయంలో ఉద్యోగాలకు సంబంధించింది ఒప్పందంలో కావచ్చు పెట్టుబడిదారులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోవడం జరిగింది రాయలసీమకు సంబంధించిన వ్యక్తి పరిశ్రమల శాఖ మంత్రి ముఖ్య మంత్రి వాసు కూడా రాయలసీమ వాసి ఆర్థిక మంత్రి మన రాయలసీమ వ్యక్తి కావడం అవకాశాల్ని అందిపుచ్చుకోవడం జరుగుతుందన్నారు.

## దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది ఎవరు...?

### టిడిపి మండల కన్వీనర్ రెడ్డప్ప రెడ్డి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం టీడీపీ మండల స్థాయి నాయకులు తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి వార్డు మెంబర్ ను కూడా ఓటుతో గెలవలేని మీరు మా నాయకులను విమర్శించే స్థాయి మీకెక్కడిదని అన్నారు. తంబళ్లపల్లె టిడిపి నాయకుడు కృష్ణమూర్తి కుమారునిపై చేసిన దాడి పై విమర్శలు చేయగా తంబళ్లపల్లె కు చెందిన పదవులు లేని నారాయణరెడ్డి, జై సింహ రెడ్డిలు కనీసం వార్డు మెంబర్ కానీ మీరు మా నాయకుని విమర్శించే స్థాయి మీకు లేదని విమర్శించారు. దొడ్డిదారిన గెలిచి మీరు పెంచి పోషించిన గంజాయి బ్యాచ్ చేసిన దాడి కాదా అని ప్రశ్నించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే మా భూమి ని ఆక్రమించారని ఇదిగో సాక్షాలని మీరా నీతులు మాట్లాడేదని ఎద్దేవా చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు మాట్లాడుతూ మాపై అక్రమంగా ఎస్సీ కేసులు బనాయించి దాడులు, దౌర్జన్యాలు చేసే సంస్కృతి మీదని మా నాయకుడు ఆ సంస్కృతి నేర్పలేదని ఆవేశంగా మాట్లాడాడు. స్థానిక ఎన్నికల్లో అధికార యంత్రాంగాన్ని అడ్డం



పెట్టుకొని దొడ్డి దారిన గెలిచిన మీరు దమ్ముంటే వెంటనే రాజీనామా చేసి ఎన్నికల్లో నిలిచి ప్రజలు ఓటుతో గెలవాలని సవాలు విసిరారు. మహిళా నాయకురాలు సిద్ధమ్మ మాట్లాడుతూ మా నాయకుడు శ్రీరామ్ చినబాబు మీద ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, మాజీ జడ్పిటిసి రామచంద్ర, భయ్యమ్మ చెరువు చైర్మన్ ఆదిరెడ్డి, యువ నేత జగదీష్, బీసీ నాయకుడు శివరాం, మైనార్టీ నాయకుడు గులాం, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రధానమంత్రి హామీని గుర్తు చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** 2019వ సంవత్సరంలో కర్నూలు నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాల చేరుస్తామని ప్రదానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ నెరవేర్చాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్,ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు డిమాండ్ చేశారు.రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ అధ్యక్షులు దిల్ బాగ్ టాంగ్ ఆదేశాల మేరకు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర,ప్రదాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు చేసిన ప్రదానమంత్రి నరేంద్ర మోడీకి మంచి బుద్ధి ప్రసాదించాలని,వాల్మీకుల చిరకాల డిమాండ్ నేరవేరాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా పూలకుంట్ల హరిబాబు మాట్లాడుతూ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వివరించారు.గత వైసిపి ప్రభుత్వం వాల్మీకులకు చేసిన మోసాని గుర్తించి ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించి ఏపీలో ఉన్నటువంటి వాల్మీకి,బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలని ప్రదానమంత్రి నరేంద్ర మోడీని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ అధ్యక్షులు దిల్ బాగ్ టాంగ్ పలుమార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. 2019 ఇచ్చిన హామి గుర్తు చేస్తూ వాల్మీకులు అందరూ ఎస్టీ సాధన కోసం పోస్ట్ కార్డు ఉద్యమం మొదలు పెట్టాలని నిర్ణయించడం జరిగిందని,ప్రతి వాల్మీకి పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగస్వామ్యాలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్,రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు టేకుపల్లి శ్రీనివాసులు,రాయలసీమ ప్రధాన కార్యదర్శి మంచు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారుతున్న మొండి కట్టకు మోక్షం లేదా

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలిమండల కేంద్రంలోని అతిపద్ద చె రువు ఎల్లమ్మ రాజు చెరువు చిట్వేలి ప్రాంత పురా ప్రజలకు నీటి సౌకర్యం అత్యధిక భాగం అందించడంలో ముఖ్య భూమిక పాత్ర పోషిస్తుంది ఎల్లమ్మ రాజు చెరువు నిండి రాజుగుంట చెరువు నిండిన తర్వాత నీరు భారీ స్థాయిలో వృధాగా పోతూ ఉన్నప్పుడు అలాంటి నీటిని నిలువ చేసి మండలానికి ఎక్కువ భాగం సాగులోకి తీసుకురావాలని ప్రయత్నం చేయడం మంచిదే అయినప్పటికీ అర్ధాంతరంగా ఆ పనులు నిలిచిపోవడం ఒక విధంగా చిట్వేలి మండలానికి తీరని నష్టం జరిగిన ది అని చెప్పవచ్చు నిజంగా మొండి కట్ట దగ్గర జరిగే పనులు పూర్తి అయితే చిట్వేలి మండలంలోని కొన్ని వేల ఎకరాలు సాగులోనికి వచ్చే అవకాశం ఉంది ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసే ప్రభుత్వాలు ఉన్నాయి కాబట్టి గౌరవ ఎమ్మెల్యే ఈ సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడ మొండి కట్ట నిర్మాణం పూర్తయ్యే విధంగా ప్రయత్నం చేయగలిగితే చిట్వేలి ప్రాంతవాసులకు ఆత్మ బంధువు అవుతాడు అలాగే ఎక్కడ ప్రజలు కష్టాలలో ఉన్న అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు సహాయం చేసే తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు ఇంచార్జ్ అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి అనేక ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ కోడూరు ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ ఉండడం తెలిసిన విషయమే చిట్వేలి ప్రాంత యువ నాయకులు ఎక్కడ సమస్య ఉన్న తను ఉన్నాను అని ముందుకు వెళ్తున్న వ్యక్తి ఇలాంటి సమస్య పైన కూడా దృష్టి పెట్టాలని మొండి కట్ట నిర్మాణానికి కృషి చేయాలని ప్రజలు కోరుచున్నారుచిట్వేలి ప్రాంత ప్రజల కోరిక మేరకు ముక్కకరుణ చూపితే ఇక్కడ మొండి కట్ట నిర్మాణం పూర్తి అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు చిట్వేలి ప్రాంత ప్రజల దృష్టిలో భగీరథుడు అవుతాడు.



సూర్య
www.suryaa.com

సోమవారం
5 మే 2025

# శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాల



## కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా - ఆలయంలో ఘనంగా ప్రారంభమైన వేడుకలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు నందుగల శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధన మహోత్సవాల ఆహ్వాన పత్రికలను మదనపల్లె శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఆదివారం విడుదల చేశారు.ఎమ్మెల్యే స్వగృహం నందు స్వర్ణకారుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ చారి,విశ్వరూపచార్యులు, ఆదినారాయణ,దిలీప్ తదితరులతో కలిసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.అదేవిధంగా ఆదివారం ఆలయంలో ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి.ఈ వేడుకలలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి పాల్గొని స్వామివారి కృపా కటాక్షానికి పాత్రులయ్యారు.కాగా ఆదివారం ఆలయంలో సుప్రభాత సేవ,శ్రీ మహాగణపతి పూజ,స్వస్తి వాచనం, కలశ స్థాపన,అంకురార్పణ,ధ్వజారోహణము,శ్రీ గాయత్రీ దేవి సమేత శ్రీ మద్విరాట్ విశ్వకర్మ మహా భగవాన్ కు పంచామృ తాభిషేకం,శ్రీ గాయత్రి విశ్వకర్మ హోమం, మహామంగళహారతి,తీర్థప్రసాదవినియోగము, షోడశోపచార పూజలు జరిగాయి.పెద్ద సంఖ్యలో స్వామివారి భక్తులు ఆలయానికి చేర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపా కటాక్షానికి పాత్రులు కావడం జరిగింది.అదే విధంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ,కలశారాధన,నవగ్రహా రాధన,పంచామృతా భిషేకం, నవగ్రహ హోమం,మహామంగళహారతి,తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం షోడశోపచార పూజ జరుగుతా యని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూప్రతిఏటాఆనవాయితీగా జరిగే వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహో త్సవాలలో స్వామివారి భక్తులు,స్వర్ణకారులు, విశ్వబ్రాహ్మ ణులు,పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కావడంతో పాటు వేడుకలను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఆలయ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ చారి మాట్లాడుతూ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమ య్యాయని తెలిపారు. ఇందులో భాగంగా ఏడవ తేదీ జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి కులమతాలతీతంగా హాజరై స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భక్త బృందంతోపాటునవయుగస్వర్ణకారసంఘం,ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 11న మిట్స్ కళాశాలలో మోడల్ ఈఏపీసెట్-2025

## - కళాశాల ప్రాంగణంలో గోడపత్రిక ఆవిష్కరణ - హాజరైన కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి




**కురబలకోట,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వ హించే ఈఏపీసెట్-2025 ఆన్లైన్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థు లకు,అన్నమయ్య జిల్లా,మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు ఆన్లైనులో మోడల్ (ఈఏపీసెట్)ప్రాక్టీస్పరీక్ష-2025ను విద్యార్థులకు నిర్వహి స్తున్నది.ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఆన్లైనులో ఈ పరీక్ష విద్యార్థులకు ఏవిధంగా ఉంటుందో,సరయిన సమయంలో విద్యార్థులు పరీక్షను ఎలా నిర్ధేశించగలరో తెలియుటకు విద్యార్థులకు ఈ సదవకాశాన్ని మిట్స్ కళాశాల వారు ఉచితముగా మే 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు మధ్యాహ్నం రెండవ విడత 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల నందు కం ప్యూటర్లలో పరీక్షను నిర్వహిస్తా మని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్వారికేఈ అవకాశమని, ఇంటర్ రెండవ సంవత్స రము పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు.మరిన్ని వివరాలు కళాశాల వెబ్సైటు డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. మిట్స్.ఏసీ. ఇన్ లో పొందు పరిచామని వివరాలకు 8712655132, 134,138 అనే మొబైల్ నెంబర్ల ద్వారా వివరాలు పొందవచ్చున న్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యకమములో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వార కానాథ్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,సీనియర్ అడ్మిన్ ఆఫీసర్ ప్రతిభ,సీనియర్మేనేజర్ కమ్యూనికేషన్ మారుతీ ప్రసాద్,ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రూపానంద రెడ్డి జన్మదిన వేడుకలు



**పుల్లంపేట, మేజర్న్యూస్** : పుల్లంపేట మండలంలోని బైపాస్ ఆవరణలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద మరియు ముక్కా వరలక్ష్మి పెళ్లి రోజు రూపానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,ఆధ్వర్యంలో వారి ఆత్మీయతను వ్యక్తపరుస్తూ భారీ కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక వేడుకలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కావరలక్ష్మి, ముక్కా విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి, పుల్లంపేట నాయుకులతో కలిసి ముక్కా దంపతులకు కేక్ కట్ చెపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రైల్వే కోడూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, ఆరే సుధాకర్నాయుడు,చుండు ఈశ్వర్ నాయుడు, పోలూరు కృష్ణమ నాయుడు కేశినేని నారాయణ నాయుడు, పోలి జగదీశ్వర్ రెడ్డి ముద్ద సుభాష్ రెడ్డి, భీముశేఖర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,శంకర్ రెడ్డి, వెంకటసుబ్బ యాదవ్, మారోతు మల్లికార్జున, కొత్తపేట శివయ్య,భీమిశెట్టినారాయణ,లక్ష్మయ్య, జంద్యంసుబ్రహ్మణ్యం,గండికోట రామ కృష్ణయ్య, నరేష్, కొప్పాల మల్లి, కొండేటి చెంగయ్య, పత్తినారాయణ,జనసేన నాయ కులు పసుపులేటివెంకటరమణ,వర్ధన్న గారి ప్రసాద్ ,పసుపులేటిరవికూటమినేతలు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.

# కష్టపడ్డ వారికి నామినేట్ పదవుల భర్తీలో ప్రాధాన్యతనివ్వాలి



## - కోవర్టులకు పదవులు కేటాయిస్తే ఇబ్బందులు తప్పవు - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఐదేళ్లుగా పడిన కష్టం,పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించపోగా వైసిపి కోవర్టులకు, వైసిపితో అంటకాగిన వారికి నామినేట్ పదవులు ఇవ్వడంతో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితులు తెలుగుదేశంపార్టీలోచోటుచేసుకున్నాయని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే .వెంకటేష్ పేర్కొన్నారు.నిమ్మనపల్లె సర్కిల్లోని టిడిపి కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులురాటకొండమధుబాబు,రాజంపేట పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి పూల మురళి, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,మాజీ సర్పంచ్ రాజన్న,లక్ష్మన్న, టిఎన్ఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి గండికోటగణేష్పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎపిఎస్పిడిసిఎల్ లీగల్ సెల్ ప్రతినిధిగా జి.దినేష్ కుమార్ రెడ్డి,వినియోగదారుల ఫోరంలో వి.ఎస్ రెడ్డిలను నియమించడాన్ని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది సమీపిస్తున్న తెలుగుదేశం పార్టీలో నిజమైన కార్య కర్తలకు ఎప్పుడూ న్యాయం జరు గుతుందని ప్రశ్నించారు.సిఎం చంద్రబాబు నాయుడుపైన అంగళ్లులో వైసిపి వారు చేసిన దాడి కేసులలో అప్పటి అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డితోకలిసి మదనపల్లె లీగల్ టీంలో వున్న జి.దినేష్ కుమార్ రెడ్డికి ఎవరు రెకమెండ్ చేసి పదవి ఇచ్చారని,ఇలా వైసిపి కోసం పని చేసిన వారికి నియమించడం సబబు కాదన్నారు. మరోవైపు వైసిపి మేధావుల ఫోరం పదవిలో ఉన్న వివిఎస్.రెడ్డికి వినియోగదారుల ఫోరం పదవి ఎవరు ఇచ్చారని నిలదీశారు.పార్టీ పదవుల కోసం చకోర పక్షులు వలె ఎదురు చూస్తున్న నిఖార్సయినా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు న్యాయం చేయడం మాని కోవర్టుకు పదవులు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. మదనపల్లె నియోజకవర్గంలో అక్రమ కేసులలో సుమారు 40 మంది కార్యకర్తలు,నాయకులు నిత్యం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. పార్టీఅధికారంలోకిరావడానికి రాత్రి, పగలు కష్టపడిన వారికి పదవులు కేటాయించక పోగా, మంత్రులు,ఎమ్మెల్యేలు వైసిపి కోవర్టులకు పదవులు ఇస్తే తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణాలు అడ్డుపెట్టి నిలబడే నిజమేనా కార్యకర్తలు వచ్చే ఎన్నికలలో పార్టీ కోసం ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు అక్రమ కేసులతో జైలు పాలైన వారిని పట్టించుకోకుండా వున్నారనిఆవేదన వ్యక్తం చేశారు.కనీసం కేసుల నుండి విముక్తి కలిగించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పార్టీకోసంపనిచేసిన కార్యకర్తలను వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో నియమించి గౌరవించాలనిసిఎం చంద్రబాబునాయుడుచెబుతున్నా క్షేత్రస్థాయి లో అందుకు విరుద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు.

# ప్రతి పౌరుడూ పోలీసులాగా ఆలోచించాలి

▪ చోరీల నివారణ సామాజిక బాధ్యతగా భావించాలి ▪ అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలి ▪ అప్రమత్తతే అసలైన రక్షణ అని తెలుసుకోవాలి ▪ ములకలచెరువు సీఐ లక్ష్మన్న

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ప్రతి పౌరుడూ తనను తాను పోలీసుగా భావించాలని, పోలీసుల లాగా ఆలోచించాలని ములకలచెరువు సీఐ లక్ష్మన్న పిలుపునిచ్చారు. అలా ఆలోచించినప్పుడే చోరీల నివారణతో పాటు పలు నేరాలనియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ మేరకుఆయన ములకలచెరువు పట్టణంలో సాధారణంగా జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు, ఆన్లైన్ మోసాలు, ఏటీఎం మోసాలు, తాళం వేసిన ఇళ్లలో దొంగతనాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నారు.



### 1. ఇంటిలో నగదు, విలువైన ఆభరణాలు పెట్టుకోకూడదు.

సాధారణంగా వేసవి కాలంలోనే ఎక్కువగా చోరీలు జరుగుతుంటాయి. ఎటువంటి పనులు లేకపోవడంతో మార్కెట్లో డబ్బు చెలామణి తగ్గిపోతుండడంతో చాలా మంది వేసవిలో దొంగతనాలకు పాల్పడుతుంటారు. సెలవుల దృష్ట్యా చాలా మంది గృహస్థులు ఆటు సెలవులు, ఇటు బంధువుల దగ్గరికి వెళుతుండడమో చేస్తుండడం వల్ల దొంగతనాలు జరుగుతుంటాయి. అందుకని ముందు జాగ్రత్త చర్యగా తమ ఇళ్లలో ఎక్కువ నగదు గాని బంగారు ఆభరణాలు గాని ఇళ్లలో పెట్టకోకూడదన్నారు. డిజిటల్ పేమెంట్లు పెరిగిపోయిన నేపథ్యంలో బ్యాంకు ఖాతాలో నగదు ఉంటే ఎటువంటి ఆపదనైనా ఎదుర్కోవచ్చునని, అదే ఇంటిలో నగదు ఉంటే కొత్త అపద కొని తెచ్చుకున్నట్లు అవుతుందని ఆయన తెలిపారు. నగదును బ్యాంకులో, బంగారు ఆభరణాలను బ్యాంకు లాకరులో పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ లాకర్లు అందుబాటులో లేకపోతే స్నేహితులు, బంధువుల లాకర్లలోనైనా వాటిని భద్రపరుచుకోవాలన్నారు.

### 2. ఇంటికి తాళం వేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి..

వేసవి సెలవుల్లో బయటి ప్రాంతాలకు వెళుతున్నప్పుడు ఆయా ఇంటి యజమానులు విధిగా పోలీసు స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. సమాచారం అందిస్తే తాము అప్రమత్తమై ఆ ఇంటిపై ఒకటికి రెండు సార్లు నిఘా పెడతామన్నారు. అంతే కాకుండా ఆ ఇంటి చుట్టు పక్కల ఉన్నవాళ్లనూ అప్రమత్తం చేస్తామన్నారు. తద్వారా చోరీలు జరగకుండా చూసే అవకాశం లభిస్తుందన్నారు.

### 3. చైన్ స్నాచర్లతో జాగ్రత్తగా ఉండాలి.

చైన్ స్నాచింగ్లు ఎక్కువగా ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు వాకింగ్ చేసే ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. సాధారణంగా ఇద్దరు, ముగ్గురు మహిళలు గ్రూపుగా ఏర్పడి తమలో తాము మాట్లాడుకుంటూ వాకింగ్ చేస్తున్నట్లు తమ అధ్యయనంలో తేలిందన్నారు. ఆ సమయంలో ఎవరైనా తమకు అత్యంత సమీపంలోకి వచ్చే వరకు మహిళలు గుర్తించలేకపోతున్నారని ఆయన తెలిపారు. అలా కాకుండా వాకింగ్ కోసం ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి మహిళలు గ్రూపులుగా ఉండడమే కాకుండా తాము నడుస్తున్న సమయంలో తమ ముందు, పక్క నుంచి వెళుతున్న వారిని ఓ కంట కనిపెట్టాలన్నారు. అంతే కాకుండా బరువైన, ఆకర్షణీయమైన బంగారు ఆభరణాలు వేసుకోకుండా వెళ్లాలన్నారు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే మెడ చుట్టూ చున్నీలుగానీ, మఫ్లర్లనీ చుట్టుకోవాలన్నారు. మెడ చుట్టూ చున్నీలు, మఫ్లర్లు వేసుకున్న మహిళల వైపు చైన్ స్నాచర్లు చూడరని ఓ అధ్యయంతో తేలిందన్నారు.

### 4. మోటారు సైకిళ్లకు లాకులు సరిచేసుకోవాలి.

చాలా మోటారు సైకిళ్లకు ఉండే ఇగ్నిషన్ లాకులు చాలా వదులుగా అయిపోయి ఏ ఇతర కీ పెట్టినా ఆ మోటారు సైకిల్ స్టార్ట్ అయిపోతూ ఉంటుందన్నారు. దొంగలు కొన్ని మాస్టర్ కీలు తయారు చేసుకుని అటువంటి బైక్లు, మోటారు సైకిళ్లు, స్కూటర్లను ఎక్కువగా దొంగలిస్తూ ఉంటారన్నారు. ఇగ్నిషన్ సిస్టంను పటిష్ట పరుచుకోవడం ద్వారా చోరీల బెడద నుంచి తప్పించుకోవచ్చునన్నారు. అంతే కాకుండా రాత్రిళ్లు ఇంటి బయట స్కూటర్లు, మోటారు సైకిళ్లు పార్కింగ్ చేసే వాళ్లు విధిగా వాటికి చైన్లతో తమ ఇంటి కిటికీలు, తలపులకు లాక్ చేసుకోవాలన్నారు. అలాగే ముందు చక్రానికి ప్రత్యేకంగా వచ్చే లాకును ఏర్పాటు చేసుకోవాలన్నారు.

### 5. స్కూటర్ డిక్కీలలో నగదు, బంగారు ఆభరణాలు పెట్టుకోకూడదు.

స్కూటీల వాడకం పెరిగిన నేపథ్యంలో చాలా మంది బ్యాంకులు, వ్యాపార ప్రదేశాల నుంచి తీసుకున్న నగదు, బంగారు ఆభరణాలను తమ స్కూటర్ల డిక్కీలతో పెట్టేస్తున్నారని సీఐ తెలిపారు. ఆ డిక్కీలు ఏమాత్రం సురక్షితం కాదని ఆయన తెలిపారు. డిక్కీలలో పెట్టిన నగదు, ఆభరణాలు కూడా చోరీకి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. నగదు, బంగారు ఆభరణాల కోసం బయలుదేరినప్పడే తోడుగా ఒకరిని వెంట బెట్టుకోవాలని ఆయన సూచించారు. అవి వెంట ఉన్నప్పుడు బజార్లలో ఎక్కడా ఆగకుండా తాము నిర్దేశించుకున్న ప్రదేశానికి వెళ్లి పోవాలన్నారు.

### 6. సాయంత్రం 6 నుంచి 8 వరకు తలుపులు తెరువరాదు.

హిందూ సాంప్రదాయం ప్రకారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు చాలా మంది తమ ఇంటి ప్రధాన ద్వారాలు తెరిచి పెడుతుంటారని సీఐ తెలిపారు. ఆ సాంప్రదాయాన్ని సైతం దొంగలు తమ ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆయన తెలిపారు. ములకలచెరువు పరిసర ప్రాంతాల్లో కాసింత ఏమరుపాటుగా ఉండే ఇళ్లలోకి దూరి ఆ సమాయాల్లోనే దొంగలు ఎక్కువగా దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన వెల్లడించారు. అందుకని సాయంత్రం వేళల్లో ఇంటిలో ఒక్కరు ఉన్న వారు తప్పనిసరిగా తమ తలుపులు మూసి పెట్టుకోవాలన్నారు.

### 7. ఒంటరి ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి...

జనావాసాలకు దూరంగా, పొలాలు, తోటల్లో ఏర్పాటు చేసుకున్న నివాస ప్రాంతాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. చాలా మంది అంతరాష్ట్ర దొంగలు ఒంటరి ఇళ్లను టార్గెగ్ చేసుకుని దాడులు చేస్తుంటారని, అందుకుని ఒంటరి ఇళ్లలో ఒక కుక్క,సీసీ కెమెరాలు విధిగా ఉండాలని ఆయన తెలిపారు.

### 8. ఏటీఎం వద్ద ఆపరిచతులను నమ్మరాదు..

ఏటీఎంల వద్ద ఆపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సీఐ హెచ్చరించారు. చాలా మంది వయోవృద్ధులు ఏటీఎంల వద్ద ఎక్కువగా మోసపోతున్నారని ఆయన తెలిపారు. ఏటీఎం మెషీన్లను ఎలా ఆపరేట్ చేయాలో తెలియని చాలా మంది వృద్ధులు సాయం కోసం అక్కడున్న వారిని అడుగుతుంటారని, ఇటువంటి అవకాశం కోసం కొంత మంది దొంగలు వేచి చూస్తుంటారని, సాయం చేసే నేపముతో మొత్తం డబ్బు దోచేస్తారని ఆయన తెలిపారు. అందుకని నగదు విత్ డ్రా కోసం వెళుతున్న వయోవృద్ధులకు తోడుగా ఎవరినైనా యువకులను ఇచ్చి పంపాలన్నారు.

### 9. ప్రతి ఒక్కరినీ అనుమానపు చూపుతోనే చూడాలి...

ములకలచెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనుల్లో భాగస్వామ్యులయ్యేందుకు దేశంలోని అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది ములకలచెరువులో స్థిరపడ్డారని సీఐ తెలిపారు. అటువంటి వారిలో మంచి వారితోపాటు చెడ్డవారూ ఉన్నారని, అయితే మంచి వారు, చెడ్డ వారిని వేరు చేసి చూడడం అంత సులువుగా చేయలేమన్నారు. అందు కోసం కొత్తగా కనిపించిన ప్రతి ఒక్కరినీ అనుమానపు చూపుతోనే చూడాలని, వారెవరో సరిగ్గాధృవీకరించుకునేంతవరకుపూర్తిగా నమ్మరాదన్నారు.

### 10. ఆన్లైన్ మోసగాళ్లకు భయపడాల్సిన పనిలేదు..

కొడుకును అరెస్టు చేశామని, ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్లమని, డిజిటల్ అరెస్టు చేశామని మాయమాటలు చెప్పే ఆన్లైన్ మోసగాళ్లకు భయపడాల్సిన పని లేదని ఆయన ప్రజలకు సూచించారు. అటువంటి ఫోన్ కాల్స్ గానీ, మెయిల్స్ గానీ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అందమైన యువతులు వ్యాట్సప్ చాటింగ్ పేరు పరిచయం పెంచుకుని చాటింగ్ చేసే సమయంలో పూర్తి లేదా పాక్షిక నగ్నంగా తయారవుతారని, మగాళ్లను కూడా కూడా అలాగే చేయమని అందంగా రెచ్చగొడతారని, నగ్నంగా తయారైన తరువాత దానిని వీడియో చేసి బెదిరిస్తుంటారన్నారు. అలాంటి బెదిరింపు కాల్స్ గానీ, వీడియోలుగానీ వస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ప్రధానంగా అమ్మాయిలు ఇటువంటి చాటింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపరిచిత వ్యక్తులతో వ్యాట్సప్ కాల్లో మాట్లాడకూడదని, తెలియని లింక్లపై క్లిక్‌చేయకూడదని ఆయన హెచ్చరించారు. సకాలంలో సంప్రదిస్తే ఆన్లైన్ మోసగాళ్లనూ కట్టడి చేయవచ్చునని ఆయన తెలిపారు.

### 11. దృష్టి మళ్లించి దొంగతనాలు...

బ్యాంకుల వద్ద కొంత మంది దొంగలు గ్రూపుగా ఏర్పడి దృష్టి మళ్లించి దొంగతనాలు చేస్తూంటారని సీఐ తెలిపారు.కొద్ది మంది అపరిచిత వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి బ్యాంకు దగ్గర గానీ లేదా రద్దీగా ఉండే ప్రదేశాల్లో ముసలి వాళ్ళపై గాని లేదా డబ్బు, నగలు క్యారీ చేసే వాళ్లను గమనించి వారిపై తమలపాకులు నమిలి ఉమ్మేసి షర్టుపై మరక పడిందని నమ్మించి, వారి దృష్టి మళ్లించి వారి దగ్గర ఉన్నబంగారు లేదా డబ్బులు దొంగతనం చేస్తారని ఆయన తెలిపారు.

### 12. ఫైన్ పేరిట మోసాలు..

పోలీసులు ఫైన్ వేస్తున్నారని కూడా దొంగలు దోపిడీకి పాల్పడుతున్నారని సీఐ తెలిపారు. నగలు లేదా డబ్బు కలిగి ఉన్న ముసలి వాళ్లు లేదా ఆడవాళ్లను టార్గెట్ చేసుకొని, రోడ్లపై పోలీసులు చెకింగ్ చేసి ఫైన్ వేస్తున్నారని, నగలు, డబ్బు మూత కట్టుకోవాలని చెబుతారని, లేక వారే మూట కట్టిస్తామని నమ్మించి సీసీ కెమెరాలు లేని నిరిజన ప్రదేశాలకు తీసుకెళ్లి డబ్బు లేదా నగలతో ఉడయిస్తారని తెలిపారు. కాబట్టి కొత్తవారిని ఎవరినీ కూడా నమ్మవద్దని, మాట్లాడవద్దని ఇంట్లోని పెద్ద వాళ్లకు తెలియజేయాలని సీఐ విజ్ఞప్తి చేశారు.కనుక ములకలచెరువు సర్కిల్ ప్రజలందరికీ తెలియజేయడమేమనగా ఎవరైనా కొత్త వ్యక్తులు మన ప్రాంతంలో తిరుగుతున్నట్లుగా అనుమానం వచ్చిన లేక మోటార్ సైకిల్ కు నెంబర్ ప్లేట్ లేకుండా ఎవరైనా తిరుగుతున్న కింద తెలిపిన నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు.సీఐ - 9440796720,ములకలచెరువుఎస్సై 94409 00715 , పిటిఎం ఎస్సై -94409 00716 ,తంబళ్లపల్లె ఎస్సై-9440900717,పెద్దమండ్యం ఎస్సై-94409 00718

## వివాహా వేడుకకు హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

– ఘనస్వాగతం పలికిన నిస్సార్ అహమ్మద్,వైసీపీ శ్రేణులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వి.కోట గౌస్ కుమారుడు సయ్యద్ షాజిల్ వివాహం మదనపల్లె సమీపంలోని చేనేత నగర్ కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీసమన్వయకర్తనిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. వి.కోట గౌస్ ఆత్మీయ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి తోకలిసి మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరు కావడంతో పెద్ద సంఖ్యలో వైయ స్సార్ పార్టీ నాయకులు తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి



హజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను నిస్సార్ అహమ్మద్ పేరు,పేరునా పలకరించారు.ఇప్పటి నుంచి ప్రతి నాయకుడు,కార్యకర్త కష్టపడి పనిచేసి 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలనిమంత్రిసూచించారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి ష్టాత్మకంగా తీసుకోవాల న్నారు.వైకాపా నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయనభరోసానిచ్చారు.ఈవివాహా వేడుకలలో బైరెడ్డిపల్లె రెడ్డెప్ప, లూబీ విశ్వనాథ్, యూనస్, చరణ్, శ్రీకాంత్,మల్లికార్జున రెడ్డి,సాదిక్, అబ్దుల్లావైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సూర దాసు జయంతి వేడుకలు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రం,లో ఆదివారం సంత్ సూరదాస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలును సక్షమ్ కడప జిల్లా ఏక శిలా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్, శ్రీ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంత్ సూరదాసు పుట్టుకతోఅందుడు, అయి నప్పటికి అయనా సొతహాగాకవి,గాయకుడు,భక్తిఉద్యమ నాయకుడు,ఈ కార్యక్ర మంలో దాతలు, సహాయంతో ఎంతో మందికి, సహాయం అందించారన్నారు అనంతరం బిస్కెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దివ్య గులు, ,భవితకేంద్రం ప్రత్యేక ప్రధాన ఉపాధ్యాయులు బి. గంగులప్ప, పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
5 మే 2025

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న కస్తూరి




**పెనగలూరు,మేజర్‌న్యూస్** : పెనగలూరు మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథం నాయుడు మండలఅధ్యక్షులు ఏంజెర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరవ్వడం జరిగినది. సింగనమల గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని అనంతరం తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిలకరసుబ్బయ్యను పరామర్శించి పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సమస్యలను విని కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ కొరకు ఎవరెవరు ఎంత కష్టపడింది లేనిది నాకు ప్రతి కార్యకర్త గుర్తున్నారని అంటూ గత ఐదేళ్ల రాక్షస పాలనలో నాకు వెన్ను దండగ నిలిచినటువంటిపెనగలూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలకు నేనున్నానంటూతెలుగుదేశంపార్టీఆదేశించినటువంటిప్రతి కార్యక్ర మాన్ని తూచా తప్పకుండా చేయించి నిలబడ్డారని. కనుక మీకు తగిన గుర్తింపు విలువ చేకూరుస్తానని టిడిపి శ్రేణులకు ఆయన హామీ ఇవ్వడంజరిగినది. ఈకార్యక్రమంలోప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు. యనమలభాస్కర్. నాగినేని మురళి. తాటి బోయిన ధనయ్య. షామీర్‌భాష. పెరుగు కృష్ణయ్య నాయుడు. నాగేశ్వర్ నాయుడు. బాబు నాయుడు. తదితర ముఖ్య సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగినది.




# హై కోర్టు జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



**నందలూరు మేజర్‌న్యూస్:**
నందలూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసి యేషన్ అధ్యక్షులు దాసరి నరసిం హులు ఆధ్వర్యంలో రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు నీ ఆదివారం ఉమ్మడి కడప జిల్లాలోని రాష్ట్ర విశ్రాంతి భవనం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా వారు నందలూరు లోని ఉన్న కోర్టు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని న్యాయ మూర్తికి వినతి పత్రం సమర్పిం చారు. అందుకు సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి సత్వరమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ల సుబ్బరామయ్య, జాయింట్ సెక్రటరీ నాయనపల్లి అనుదీప్ జయసింహ, కోశాధికారి వినయ్ కుమార్, హస్తవరం , ఆనంద్ కుమార్, ముంగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి కురిసింది అడవి జాజి పూలు ఇరగ పూశాయి



**రామాపురం మేజర్‌న్యూస్:**
మండలంలో వ్యాపించి ఉన్న పాలకొండలో మే మొదటి వారంలో తొలకరి వర్షాలు కురియడంతో అడవి జాజిపూలు ఇరుగ పూసాయి వర్షాకాలానికి ముందు కురిసే తొలకరి వర్షానికి అడవి జాజి పూలు పూస్తూ ఉంటాయి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు ప్రయాణించే ప్రయాణికుల చూపరులను అలరిస్తూ పాలకొండల అందాలను వీరజిముతో దర్శనమిస్తున్నాయి.

# బి.కొత్తకోటలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చోరీ

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్** : బి.కొత్తకోట పట్టణం సమీపంలో కస్తూరిబా స్కూల్ సమీ పంలోని రైతు డి.వెంకటాచలపతికి చెందిన ట్రాన్స్ఫార్మరును దుండగులు ధ్వంసం చేసి రాగితీగలనుతీసుకెళ్లారు. ఆదివారం ఉదయం వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైనట్లు గుర్తించి విద్యుత్ శాఖ అధికా రులకు రైతు ఫిర్యాదు చేశాడు. గత నెల కాలం నుండి ఇప్పటి వరకు చుట్టుప్రక్కల మూడు ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయని రైతులు తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేకపోవడంతోమరోవైపు ట్రాన్స్ఫార్మర్లు, డ్రిప్ పైపులు తరచూ చోరీలకు గురవుతుం డడంతోరైతులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాపోలీసులు ట్రాన్స్ఫార్మర్ చోరీలపై నిఘా ఉంచాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# సాయి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు 2003, 2006 బ్యాచ్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఆ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థులు ఆ ప్రాంగణంలో కలుసుకోవడం జరిగినది అంతేకాకుండా వారు మాట్లాడుతూ ఆనాటి. కాలేజీ రోజుల్లో అధ్యాపకులతో, స్నేహితులతో గడిపిన మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ మా కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయిలో ఉండడం చాలా సంతోషకరమని ఎవరు ఎంత ఎదిగినా అధ్యాపకులు మర్చిపోకుండా తిరిగి మళ్లీ కళాశాలలో ప్రతి ఒక్కరూ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని చదువు మనిషికి జ్ఞానాన్ని బోధిస్తారని అంతేకాకుండా ఎవరు ఏ స్థాయిలో ఉన్న అధ్యాపకులు గుర్తించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్యే తెలిపారు అంతేకాకుండా అక్కడికి వచ్చిన పూర్వ విద్యార్థులని ఘనంగా సత్కరించి, వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారికి చదువు చెప్పిన అధ్యాపకులు అందరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు.



# రైతులతో మామిడి అమ్మకం దారులు సమావేశం



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య రైతు సంఘ తలుపుల, ఆధ్వర్యంలో మామిడి అమ్మకపు దారులు కొనుగోలుదరుల సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు మాట్లాడుతూ ఇప్పుడు ఆశించే పండు ఈగ నివారణకుమిథైల్ యూజీనాల్ కలిగిన లింగాకర్షక బుట్టలను భూమి నుండి 5-6అడుగుల ఎత్తులో ఎకరానికి 5-6 అమర్చుకోవాలి.పంటకోత సమయానికి మూడు వారాల ముందు, డెల్టామెత్రిన్-0.5మి. లీంఅజాడిరెక్టిన్ (3000పి.పి.యమ్)-2మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి.లేదంటే లీటర్ నీటికి 100 గ్రా బెల్లం2మి.లీ డెల్టామిత్రిన్ కలిపి విషపుఎర తయారీ చేసి పోలంలో అక్కడక్కడ అమర్చాలి అని తెలిపారు.మామిడికాయలు నిమ్మకాయ దశలో ఉన్నప్పటినుండి కాయలకి టేబుల్ వెరైటీలకి ఫ్రూట్ కవర్స్ వాడటం వలన పండు ఈగ ,కాయ తొలుచు పురుగు, తామర పురుగుల నుండి కాయల్ని రక్షింపబడుటయే కాక పురుగుమందుల వాడకం కూడా తగ్గించుకోవచ్చు, పురుగుమందుల అవశేషాలు లేని ఉత్పత్తులను పొందవచ్చు.కాయ రంగు, నాణ్యత ,పరిమాణం పెరగడమే కాక ఎండ తాకిడి నుండి పండ్లను కాపాడుకోవచ్చు. మార్కెట్లో కూడా ఇలాంటి పండ్లకు మంచి ధర లభిస్తుంది అని తెలిపారు.లిపంట కోతకు ఒక నెల ముందర నీటి తడులను ఆపుట ద్వారా కాయలో చక్కర శాతం తీపిదనం పెరగడమే కాక నిల్వ సామర్థ్యం పెరిగి దూరప్రాంత రవాణాకు అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు.గ్లోబల్ ఫ్యాక్టరీ ప్రతినిధి చంద్రమౌళి మాట్లాడుతూకాయలను ఒకే మారు కాకుండా దశలవారీగా పక్వానికి వచ్చిన కాయల్ని కోయాలి తద్వారా కాయ నిల్వ సామర్థ్యం పెరిగి దూరప్రాంత రవాణాకి అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు. ఈ రోజు నుండి అన్ని రకాల మామిడి కొనుగోలు సంఘ ద్వారా నిర్వహిస్తామని అలాగే మంచి ధర ఇస్తామని సంఘ చైర్మన్ జయబ్బనాడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి సుకుమార్ రెడ్డి, జిల్లా విజిలన్స్ మానిటరింగ్ సభ్యులు బోడిషవలి, ఆర్ ఎస్ కెసిబ్బంది జహీర్ మామిడి రైతులు పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి అవార్డును అందుకున్న బిస్మల్ల ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశా వల్లి



**పీలేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశా వల్లి కు శ్రామిక శక్తి అవార్డును తిరుపతి ఈ ఎస్ ఐ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శ్యాంబాబు చేతుల మీదుగా శనివారం తిరుపతిలో యూత్ హాస్టల్ నందు జరిగిన సమావేశంలో శ్రామిక శక్తి అవార్డును అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేశావల్లి విలేకరులతో మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఆటో కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులనుఅన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఆటో యూనియన్ నాయకులు బోదేశావల్లికి శ్రామిక శక్తి అవార్డు అందుకోవటం పట్ల ఆదివారము పీలేరులోని ఆటో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం తమ పోరాటాన్ని కొనసాగించడం జరుగుతుందని బోదేశావల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్, ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ జనరల్ సెక్రటరీ మూర్తి తదితరులు శ్రామిక శక్తి అవార్డును అందుకున్న బోదేశా వల్లిని అభినందించడం జరిగింది.

## మండిపల్లి నాగిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించిన మంత్రి



**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ మండిపల్లి నాగిరెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా ఆదివారంచిన్నమండెం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో ఉన్న మండిపల్లి నాగిరెడ్డి విగ్రహానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనం తరం పలువురు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పలు సమ స్యలపై మంత్రిలను కలి శారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పిల్లలకు కార్పొరేట్ విద్యా అవకాశం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఖచ్చితంగా ఉన్న సీట్లలో 20% సీట్లను కచ్చితంగా నిరుపేదలకు బలహీన వర్గాల వారికి కేటాయించాలని నిర్బంధ విద్యా చట్టం తెలియజేస్తుంది అందుకు అను గుణంగా నేపేద విద్యార్థులు కార్పొరేట్ విద్య పొందే అవకాశాన్ని విద్యా హక్కుచట్టం రాష్ట్ర ప్రభుత్వం కల్పించబడింది కాబట్టి నిరుపేదలైన తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గాని మీ సేవలో గాని ఒకటవ తరగతి నుండి 8వ తరగతి కార్పొరేట్ పాఠశాలలో ఉచిత విద్యను పొందేందుకు అర్హులైన ఒకటవ తరగతి విద్యార్థుల నుండి దరఖాస్తు చేసుకోవాలని కోరారు ప్రభుత్వం ఆశ యాలు గొప్పగా ఉన్నప్పటికీ రాష్ట్ర ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేస్తూ ఉన్న ప్పటికీ ఎంతమందినిరుపేద విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారన్నదిప్రశ్నార్థకంగా మారుతు ందికచ్చితంగాప్రభుత్వంఅందించిన ఇలాంటి అవకాశాన్ని బడుగు బలహీన వర్గాల వారి నిరుపేదకుటుంబాలుసద్వినియోగం చేసుకోవాలి ఎక్కడైనా ఈ చట్టం సరిగా హాములు కాకపోతేకచ్చితంగామండలవిద్యాశాఖ అధికారులకు తెలియ జేయవచ్చు మే రెండవ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందనిఇలాంటిబృహత్తరమైన అవకాశాన్నిమండలప్రజలసద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు

# ప్రజలకు నేను సైతం అండగా ఉంటా

దాసరిపల్లి కల్పనా రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో కార్యకర్తలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమానికైనా దాసరిపల్లి జయ చంద్రారెడ్డి తప్పక హాజరవడం పరిపాటి. ఆయన సొంత పనులపై విదేశాలకు వెళ్లగా ఆయన సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి భర్త అడుగుజాడలే శిరోధార్యంగా తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ మొరుసుపల్లి బురుజు లో టిడిపి కార్యకర్త శివారెడ్డి తల్లి యశోదమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కల్పన రెడ్డి హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకుంది. యశోదమ్మ భౌతిక కాయానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. శివారెడ్డి కుటుంబాన్ని ఓదార్చి ఎల్లవేళలా పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం జయచంద్రారెడ్డి కృషి చేస్తున్నారని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం వారికి ఎల్లవేళలా అందు బాటులో ఉండి సహకరిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయుడు, కాలా నారాయణ, పెద్ద వీరభద్ర, జైపాల్ నాయుడు,మధుతెలుగుదేశం పార్టీ నాయ కులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ, క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులకు సబ్సిడీ రుణాలు

### అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపిన ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లాలోని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సహకారంతో మైనార్టీ,క్రిస్టియన్ వర్గాలకు చెందిన అభ్యర్థుల కు 50% సబ్సిడీతో రుణాలకు మే నెల 25వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి బ్రహ్మయ్య తెలిపినట్లు ఎంపీడీవో తెలియజేశారు. మైనార్టీ అభ్యర్థులు లక్ష నుంచి 8 లక్షల వరకు, క్రిస్టియన్ మైనార్టీలకు లక్ష నుంచి ఐదు లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు ఎంపికైన వారికి 50 శాతం సబ్సిడీ మంజూరు అవుతుందని తెలియజేశారు. అర్హత కలిగిన https:// apobmms. apcfss.in వెబ్సైట్ నందు అప్లై చేసుకోవాలని అలాగే ఇతర వివరాల కొరకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం 9290448452,08562241137 నెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

# రెండు కార్లు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పెద్దపాలెం ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో ఆదివారం ములకలచెరువుకు చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పి మయిన్ భాష తన కుటుంబ సభ్యులతో కలిసి మదనపల్లి నుండి ములకలచెరువు కి వస్తుండగా కదిరి వైపు నుండి చిత్తూరు వెళుతున్న కారు బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది.ఈ ప్రమాదంలో మయిన్ బాషా, షహీన్ తాజ్, అక్మల్ గాయపడ్డారు. వారిని ప్రవేటు వాహనంలో మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ట్రాఫిక్ నియంత్రించారు. ఘటనపై ములకలచెరువు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

– రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి బాధితుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతని చ్చి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించివారికిన్యాయంచేయాలన్నారు. ఈసందర్భంగామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలుస్వీకరించివారిసమస్యలుఅక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి

– రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం – జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్



**మదనపల్లె రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా కొనసాగాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లి-పుంగనూరు బైపాస్ రోడ్డులోని కొండామారిపల్లి సర్కిల్ వద్ద జనసేన మహిళా నేత జయ భవ్య కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏడాదిలోపు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా పంచాయతీల నుంచి మండలాల వరకు పార్టీ బలంగా ఉండేలా చూసుకోవాల న్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలను సవివరంగా వారికి వివరించాల న్నారు. జనసేన జెండా ఎగిరే ప్రతి ప్రాంతం నుంచి పార్టీ విజయ రాగం వినిపించేలా కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్ల పల్లి,రాయచోటి నియో జకవర్గాల జనసేన నాయకులు,పీవోసీలు,రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శిఅడపాసురేంద్ర,చిత్తూరు లీగల్ సెల్ అధ్యక్షులు అమర నారాయణ, మదన పల్లి నాయకుడుతోటకళ్యాణ్,పుంగనూరు నియోజ కవర్గ జిల్లా కార్య దర్శిరమణగోవి కొండ, మాజీచైర్మన్ శివప్ప నాయుడు,కొండా మారి పల్లిగ్రామజనసేననాయకులుసల్మాన్, అయ్యప్ప,రాజశేఖర్,షాబీర్,సందీప్ రెడ్డి ,మనోజ్, నరేష్,నాగేంద్ర,రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఏఎం కంప్యూటర్స్ దుకాణంలో అగ్ని ప్రమాదం

– రూ.15 లక్షల ఆస్తి నష్టం – ఆదుకోవాలని షాప్ యజమాని ముస్తాక్ హుస్సేన్ విజ్ఞప్తి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు,శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఎదురుగా వున్న ఏఎం కంప్యూటర్స్ షాపులో అగ్ని ప్రమాదం జరిగి సుమారు 15 లక్షల రూపాయలకుపైగా ఆస్థి నష్టం జరిగిందని షాప్ యజమాని ముస్తాక్ హుసేన్ తెలిపారు. శుక్రవారం షాప్ మూసుకొని నమాజ్ కు వెళ్లిన అనంతరంకంప్యూటర్ సర్వీసింగ్ చేయడం కోసం వెళ్లిన సమయంలో షాపులో మంటలు చెలరేగి అన్ని అగ్నికి కలిపోయాయిని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి పట్టణంలో గత 13 సంవత్సరాల నుండి ఏయం కంప్యూటర్ దుకాణం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం షాప్ మూసివున్న సమయంలో షాపులోచోటుచేసుకొన్న అగ్ని ప్రమాదంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఈ షాప్ ను బ్యాంకు నుండి, ఫైనాన్స్ సంస్థ లు నుండి రుణాలు తీసుకుని కొనసాగిస్తూ,షాప్






ద్వారావచ్చే ఆదాయంతో అప్పులు తీర్చుకుంటున్న సమయంలో చోటు చేసుకొన్నఅగ్నిప్రమాదంఅప్పులఊబిలోకినెట్టి వేసింద న్నారు. కావున ప్రభుత్వం,పాలకులు తమకు జరిగిననష్టాన్ని గుర్తించి,ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. తిరిగికొత్తగాషాప్‌ఏర్పాటుచేసుకోవడానికి బ్యాంకు ఋణంపొందడానికిప్రభుత్వం,అధికారులుఅవకాశం కల్పించాలని కోరారు.

# ఆశ్రమానికి రాచపల్లి ప్రజలు ఔదార్యం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు తిమ్మాయిపాలెం క్రాస్ రోడ్డు వద్దా వెలసిన నారాయణ తపోవన ఆశ్రమమునందు ఎలాగైనా సరే నిత్య అన్నదానం జరగాలని ఆ గ్రామస్తుల సంకల్పం అందుకు అనుగుణంగానే ఆ గ్రామంలోని రైతులందరూ కలిసి ఆశ్రమానికి దాదాపు 30 బస్తాల ధాన్యాన్ని సేకరించి ఇవ్వడం జరిగింది అక్కడ ప్రతిరోజు మధ్యాహ్నం నిత్య అన్నదానం జరగాలన్నదే వారి సంకల్పం ఎంతోమంది యువకులు పుట్టినరోజులు పెళ్లి రోజులు నాడు ఇలాంటి ఆశ్రమానికి మీకు తోచినంత ధాన్య రూపంలో గానీ వస్తు రూపంలో గానీ ఇస్తే ఎంతోమందికి అక్కడ భోజన వసతి కల్పించిన వారు అవుతారు ప్రతి పౌర్ణమి రోజు అక్కడ గీతా పారాయణం కూడా జరుగుతుంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పండు ముసలి వారు చాలామంది ఆశ్రమానికి వచ్చి గీతా పారాయణంలో పాల్గొంటారు ఆశ్రమ నిర్వహణ పెద్దలు ప్రతిరోజు స్వామివారికి అత్యంత నిష్టతో పూజా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు మండలంలో అహ్లాదాకరమైన వాతావరణంలో తపోవన ఆశ్రమం ఎంతో మందికి శరణాలయంగా మారుతుంది అనడంలో సందేహమే లేదు ఏ టైములో నారాయణమ్మ ఈ ఆశ్రమ అన్ని ప్రారంభించిందో తెలియదు కానీ నేటికీ ఆశ్రమం అనేకమందికి ఆకలి తీరుస్తుంది అనడంలో సందేహమే లేదు చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు ముఖ్యంగా ఆశ్రమ నిర్వహణ బాధ్యతను ఓ మహిళ నాగేశ్వరమ్మ చూస్తూ ఉండడం కూడా ఆశ్రమానికి ఇంత మంచి పేరు వచ్చింది అనడం లో సందేహమే లేదు ఏది ఏమైనాప్పటికీ ఆశ్రమ నిర్వహణకు తమకు తోచిన విధంగా ఎవరైనా దాతలు ఉంటేసహాయం చేయాలని ఆశ్రమ నిర్వహణ పెద్దలు తెలియజేస్తున్నారు కార్యక్రమంలో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ పై నుంచి పడి వ్యక్తి మృతి

**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నము జిల్లా రాజంపేట మండలంలో శుక్రవారంరాత్రిసున్నపురాళ్లపల్లె వద్ద ప్రమాదవశాత్తు కదులుతున్న ట్రాక్టర్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ప్రకారం మృతుడు హేమాద్రి వారి పల్లి తాళ్లపాక మండలం కు చెందిన బుచ్చిపాక వెంకటేష్ (30)గాగుర్తించారు. ప్రమాదస్థలానికి చేరుకున్న రూరల్ రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గాలివీడు వాసికి అబాకస్ విద్యలో అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** గాలివీడు వాసి ఆర్కే అబాకస్ వ్యవస్థాపకుడు తాతిరెడ్డి రామకృష్ణారెడ్డికి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ నందు ఎఎఎ (ట్రిపుల్ ఎ )అబాకస్ వారిఆధ్వర్యంలో అంగుళ్లియా అర్థమే టిక్స్ పైన శిక్షణ అనంతరం 20వ ఇంటర్నేషనల్ అబాకస్ కాంపిటేషన్స్ నిర్వహనకు ట్రిపుల్ ఎ వారి ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగిందని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డు ను అందుకోవటం జరిగినది. రాబోయే రోజుల్లో కూడా గణితంలో పట్టు ఉంటే ఏ సబ్జెక్ట్స్ అయినా అవలీలగా చేయగలరని తెలిపారు. లిఆర్. కె అబాకస్ సంస్థ ఆధ్వర్యంలోలి 10 చేతివేళ్లతో క్యాలిక్యులేటర్ కంటే వేగంగా లెక్కలు చేయడం, చేతివేళ్లలో 1 నుండి 1000 మల్టిప్లికేషన్ టేబుల్స్ ను పెన్ను పేపర్ లేకుండ వితిన్ సెకండ్స్ లో చెప్పగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ అనగాని రెడ్డెప్ప, ఆర్. కె అబాకస్ సభ్యులు అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664





# ఉప్పరపల్లిలో 150 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో టీడీపీకి విశేష బలం చేకూరింది. పార్టీ ఆవిర్భావ లక్ష్యాలైన ప్రజల అభివృద్ధి, నైతిక రాజకీయాలను నమ్మిన 150 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి వారికి పసుపు కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికి, హార్ధికంగా అభినందించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో ముక్కా రూపానంద రెడ్డి గారి జన్మదినం మరియు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలు, నాయుకులు కలిసి ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించారు, ముక్కా రూపానంద రెడ్డి గారు తన సతీమణి ముక్కా వరలక్ష్మి గారితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు

పార్టీ లో చేరిన వారి వివరాలు:- బొంట్ల వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, తులసిరామ్ రెడ్డి, చంద్ర రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చంగల్ రెడ్డి, రామిరెడ్డి, రామిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారాయుడు, తేజు, సుధీర్ తదితరులు పార్టీ లో చేరడం జరిగింది. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేయడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య సంకల్పం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది, సంక్షేమం ఆగిపోయింది. నేడు ప్రజలు తమ భవిష్యత్ కోసం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటున్నారు. ఉప్పరపల్లి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధికి నాంది పలికే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాము," అని తెలిపారు. ఈ కార్యక్రమంలోలి పలువురు గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీలో చేరిన కొత్త కుటుంబాలకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చింది.



## ఉప్పరపల్లె సమస్యలపై అర్జీని స్వీకరిస్తున్న కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం ఉప్పరపల్లి గ్రామ ప్రజల తరుపున ముందుగా మీకు పెళ్లి రోజు మరియు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము, ముఖ్యముగా మా గ్రామ ప్రజల తరుపున మేము విన్నవించుకును విన్నపము ఏమనగా మా ఉప్పరపల్లి గ్రామము అభివృద్ధి విషయములో చాలా వెనుకబడి వున్నది .మేము ఎప్పటినుండో ఒకే పార్టీకి మద్దతు తెలుపుతూ వస్తున్నాము కానీ వారు మాపల్లెకు ఎటువంటి అభివృద్ధి చేసినది లేదు కనుక మీరు పల్లెలకు చేస్తున్న అభివృద్ధిని చూసి మా పల్లె ప్రజలందరము మీ దారిలో నడవడానికి నిర్ణయం తీసుకున్నాము కావున మీరు మాపల్లెను అభివృద్ధిపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాము. మా ఉప్పరపల్లి ప్రజల తరుపున మిమ్మల్ని అడుగుతున్నచిన్న కోరికలు : మరియు మా గ్రామం యొక్క సమస్యలు మీరు తీరుస్తారని మేము ఆశిస్తున్నాము మా గ్రామం యొక్క సమస్యలు ఏమనగా బస్ షెల్టర్ , వాటర్ ప్లాంట్, రేషన్ షాప్, కరెంటు పోల్స్ ఎత్తు పెంచడం, కమ్యూనిటీ హాల్, సిమెంట్ రోడ్డు, గ్రామ సచివాలయ0 మొదలకు సమస్యలపై ఉప్పరపల్లి గ్రామ ప్రజలు అర్జీ ఇవ్వడం జరిగినది.

